ఏంటుగలోస్తున్నాయి జాగ్రత్త

ఎస్.ఎన్.లక్ష్మి

ఆరోజు అందరిలా తనకు మామూలుగా తెల్లవారతదని, ఒక అద్భుతం జరగబోతోందని తెలియని సీతామాలక్ష్మి మామూలుగానే ఉదయం ఐదుగంటలకి లేచింది

అలవాటు ప్రకారం లేస్తూనే మంగళసూతాలు కళ్లకదుకుంది కళ్లుతెరిచి భర్త ముఖం చూడ్డానికని పక్కకు చూచి ఒక్కసారిగా తెల్లబోయింది ఎనిమిదిగంటలు దాటేదాకా కల్లోకూడా మంచందిగని సీతామాలక్ష్మి భర్త సాయిశ్రీరామచంద్రమూర్తి పక్కమీదతడు లేడు

మనసుకేదో సర్దిచెప్పుకుని పత్యామ్నాయంగా రామచంద్రుడి ఫోటో కేసి చూసి చిరునవ్వునవ్వి మంచంమీంచి కాళ్లుదించి దినచర్యలోకి అడుగుపెట్టింది సీతామాలక్ష్మి

తొమ్మిదిన్నరకి గడియారం పులిక్కిపడింది సరిగ్గా రోజు ఆ సరికల్లా పీటమీద కూర్చుని ఆవిర్లు చిమ్మే వేడివేడి వంటకాలని వూదుకుంటూ ఆదరా బాదరా తినే భోజన కార్యక్రమంలో వుండవలసిన రామచంద్రుడి అయిపూ అజా లేదింతవరకూ!

సీతామాలక్ష్మి రామచంద్రుడి గురించి కంగారు పడుతూ ఎదురుచూస్తూనే వంట పూర్తిచేసింది అతనికి ఆఫీస్‌కి టైం అయిపోతోందే అని కంచం, పీట, మంచినీళ్లు సిద్ధం చేసింది నేతిగిన్నె వెచ్చబెట్టింది ఇంకా రాకపోయేసరికి కమ్మటి పెరుగుఅన్నం టిఫిన్ బాక్స్‌లో సర్ది ఆ రోజు వండిన రెండు గుత్తొంకాయలు వేసి రెడీ చేసి పెట్టింది అయినా రాకపోయేసరికి వీధి అరుగుమీద కొచ్చి ఎదురుచూస్తూ నిలబడింది

అలా వీధి స్తంభాని కానుకుని మరో స్తంభంలా నిలబడిపోయిన సీతామాలక్ష్మి చీకటి పడ్డాక ఇంట్లోకి నడిచి లైటువేసింది మంచినీళ్లకని వంటిట్లో కడుగుపెట్టేసరికి అక్కడ వుదయమనగా పెట్టిన కంచం, టిఫిన్ బాక్స్ వెక్కిరించాయి వండిన వంటగిన్నెలు ఆమె వంక బరువుగా చూసాయి.

ఇంక అక్కడ క్షణంకూడా నిలబడలేక సరాసరి బెడ్‌రూంలో కెళ్లి నిలువునా మైఫోమ్ బెడ్‌మీద పడిపోయి భోరుమని ఏడవడం మొదలు పెట్టింది

'లవ్‌ఫర్‌లవ్' అని అందంగా ఎంబ్రాయడరీ చేయబడ్డ సాటిన్ గలీబుదిండు బోల్డంత జాలిపడ్డా సీతామాలక్ష్మి కన్నీళ్లు తుడవడం తప్ప ఏం చెయ్య లేకపోయింది

'స్వీట్ డ్రీమ్స్' అన్న గలీబుతొడుక్కున్న మరో దిండు మాతం 'నలుడు, గౌతమ బుద్ధుడు మొదలైన మహాపుణ్య పురాణ పురుషుల్లా ఈ సాయిశ్రీరామచంద్రమూర్తి సీతామాలక్ష్మిని నిద్రలో వదిలి ఎక్కడి కెళ్లినట్టు? ఎందుకెళ్లినట్టు?' అని ఆలోచిస్తూ వుండిపోయింది

రామచంద్రుడు చాలా అందంగావుంటాడు పైగా బోల్డుమంచివాడు సీతామాలక్ష్మి కూడా చాలా అందంగా వుంటుంది బోల్డు మంచిది ఇద్దరూ చదువూ సంస్కారం గల అదర్శవ్యక్తులు

'లవ్‌లీ పెయిర్' 'మేడ్ ఫర్ ఈచదర్' లాంటి కాంప్లి మెంట్స్‌ని స్వంతం చేసుకున్న జంట పెళ్లిచూపులనాడు మొదలయిన వారి ప్రేమ పెళ్లయిన తరువాత రెండునిండు చందమామల వెన్నెలంత వెలుగును వెద జల్లడం మొదలు పెట్టింది

ఒకేమాట ఒకేబాటగా నవ్వులనదిలో పువ్వుల పడవలా సాగుతోంది సంసారం పెసరట్టు ఉప్మాలా, ద్విపదలా, జంటకవుల్లా, పానకం బిందెల్లా [పానకం బిందెలంటే గుర్తొచ్చింది, వాళ్లకి పెళ్లయి ఆర్నెల్లే అయింది] ఇంకా చాలా చాలాలా ఆఫీసు టైంలో తప్ప ఒకరినొకరు విడిచి వుండలేరు, అలాంటి రామచంద్రుడు ఆమెకి దూరమై 16 గంటలు దాటుతోందప్పుడే

తెల్లారితే దుర్గాష్టమి దేశమంతా పెళ్లి వారిల్లులా కలకలలాడే దసరా పండుగలు!

'దసరా శలవులు ఎలాగడపాలీ?' అనే విషయం మీద ఎంత వుత్సాహంగా చర్చించుకున్నారని నిన్నరాతి! 'ఆఫీసారుడి బారినుండి ఈ మూడు రోజులూ తప్పించుకుంటున్నందుకు ఎంత సంబరి పడిపోయారు! ఆ ఆనందంలో రెండు దాటేవరకూ ని దేపోలేదిద్దరూ ఆ తరువాత తనకు ఒళ్లుతెలియని నిద్ర పట్టడం ఆయన మాయమవడం తనతో మాట మాత్రమైనా చెప్పకుండా సీతామాలక్ష్మి మళ్లా బావురుమంది

'దేవతలారా! నా భర ను నాకు దక్కించండి ఎక్కడన్నాసరే వెంటనే క్షేమంగా ఇంటికిరప్పించండి కోటిదేవుళ్లకు మొక్కుకుని ఎప్పుడో అలాఅలా ని దలోకి జారిపోయింది

వేకువనే లేచి కలువ రేకుల్లాంటి కళ్లు విప్పి ఆశగా చూసింది కాదుసుమా కలకాదుసుమా అంటా రావ చం దుడి పక్క ఖాళీగానే ఉండడంతో కళు తుడుచుకుంటూ ఆలోచనలో పడిపోయింది

"పోలీసుకి రిపోర్టు ఇవ్వడమా? తన తండ్రికి టెలిగాం ఇవ్వడమా?"

ముందుకొస్తే నుయ్యి వెనక్కొస్తే గొయ్యి!

ఆలోచించి చివరికి టెలిగ్రాం ఇవ్వడానికే నిశ్చయించుకుంది టెలిగ్రాం అందగానే ఒక రోజు బస్‌లోను, మరో రోజు రైలోనూ పడి వచ్చే తన తండ్రి క్షేమం కోసం, ఇల్లు వదిలి వెళ్లిన రామచం దుడి క్షేమం కోసం తను ఘోరతపస్సు చెయ్యడానికి నిర్ణయించుకుంది

ఆ రోజే దుర్గాష్టమి

ఎవరి ఆనందంలో వాళ్లు ముక్కుదాకా మునిగి తేలుతున్నారు

సీతామాలక్ష్మి టెలిగ్రాం ఇచ్చివచ్చి తలారా స్నానం చేసింది నెమలికంఠం రంగు పట్టుచీర, చిలకముక్కు రంగు జాకెట్ వేసుకుంది పసుపు రాసుకున్న ముఖంలో అస్తమించడం తెలియని రవిలా కుంకుమ బొట్టు ఎర్రగా మెరిసిపోతోంది

అచంచల దీక్షతో దేవుని గదిలో కడుగు పెట్టింది.

సర్వాలంకార శోభితులై స్టేజి మీద ఫ్రీజయిన పౌరాణిక పాత్రల్లా ఆ గదిలోని సర్వదేవతలు పెద పెద్ద కళ్లెట్టుకుని రెప్ప వాల్చకుండా చూస్తున్నారామెని

దేవుళ్లముందు కూర్చున్న సీతామాలక్ష్మి ఒక స్విచ్ ఆన్ చేసింది వెంటనే జిగ్ జిగ్



జిగ్ మంటూ కరెంటు ప్రమాదలో దీపం గాలికి రెప రెప లాడుతున్న ఆవునేతి దీపంలా వెలగడం మొదలు పెట్టింది ఆ దేవుళ్ళ ముందు [అది రామచంద్రుడికి పెళ్లిలో స్నేహితుడు ప్రెజెంట్ చేసాడు] సీతామాలక్ష్మి మరో స్విస్ ఆన్ చెయ్యగానే "మాణిక్యవీణా" అంటూ ఘంటసాలగాని గొంతు కంచు గంటలా మ్రోగిటేపు తిరగడం మొదలు పెట్టింది

సీతామాలక్ష్మి నిశ్చలంగా కళ్ళు మూసుకుని, చేతులు జోడించి కూర్చుంది భగవన్మామ స్మరణ చేస్తూ

దుర్గాష్టమి గడిచిపోయింది ఘంటసాల, శ్రీనివాస్, రఫీల భక్తిగీతాలతో అయినా ఒక్క దేవుడి మనసూ కరగలేదు 'సీతా క్షీ' అనే రామచంద్రుడి ప్రేమ పూరితమైన గొంతు వినిపించనే లేదారోజు

నిశానికి ఆ రోజు ఘంటసాల గాని గొంతు విన్న ఆడదేవుళ్ళు నంటశాలలు విడిచొచ్చి

* లోకంపోకడ — ఊమెన *



పండుగలొస్తున్నాయి ...

చేతులు కొంగులకి తుడుముకుంటూ 'నాథా' అని ఏదో చెప్పబోయేంతలో 'పండగ పూట వంటా గింటా మాని ఆ ఘంటసాల పాటకు పరవశులై భూలోకమున కేగి ఆమెకు వరమిచ్చెదరా?! నోరుమూసుకుని చెవులు కూడా మూసుకుని వంట పూర్తిచేసి మా కింత పిండం పడేసి పాతివ్రత్యమును నిలుపుకొండని ఆయా పతిదేవుళ్ళు తమ సతులను కూకలెయడంతో వేసేదిలేక ఆడదేవుళ్ళు వంటిళ్ళల్లోంచే చూస్తూండిపోయి, తర్వాత మాటే మర్చిపోయారు

ఆ రోజు మహార్నవమి

సీతామాలక్ష్మి కూర్చున్న చోటు నుండి లేవకుండా ఫోరతఎస్సు చేస్తూనే వుంది కరెంటు ప్రమిదలో దీపం జిగ్ జిగ్ జిగ్ మని వెలుగుతూనే వుంది అలసిపోయిన మగ గాయకులో పక్కపడిపోయారు

ఆ రోజు సుబ్బలక్ష్మి, లీల, సుశీలల భక్తి గీతాలు టేప్ రికార్డర్‌లోంచి వచ్చి గుట్టలు పడుతుంటే దేవుళ్ళ పేరాలు గజ గజ వణకడం మొదలెట్టాయి

బోళ శివుడు తటాలున లేచి జింకచర్మం ఒంగి గట్టిగా బిగించుకుని ఆ మటునే బయలుదేరబోతుండగా పార్వతీదేవి అడ్డు తగిలి 'నాథా నేను, సరస్వతీదేవి, లక్ష్మీదేవి కలిసి భూలోకమున కేగుచున్నాము' అంది 'ఏ సినిమాకి' అన్న శివుడి ప్రశ్నకు పార్వతి నవ్వుకుని 'మీ రెంత అమాయకులు స్వామీ! ఇవి దసరా పండగలు కదా మా భక్తురాండ్రు బొమ్మల కొలువులు పెట్టుకుని భక్తితో మమ్మల్ని పూజిస్తుంటే ఒక్కపూటయినా పేరంటానికెళ్ళకపోతే ఏం బాగుంటుంది? నే వచ్చేవరకూ గణపతిని, కుమారస్వామిని, ఇంటిని జాగ్రత్తగా చూస్తుండండి ఈ వేళ్ళికి రాగానే శనగలు కరివేపాకేసి పోపు పెడతాను'' అంది

అక్కడ సీతామాలక్ష్మి గదిలోంచి దీనమైన పాట దుఃఖ భారంతో, బొంగురు పోయిన గొంతుతో ఇక్కడ శివుడి చెవుల్లో రింగవుతుండగా చటుక్కున పార్వతి చెయ్యి పట్టుకుని 'పారూ' అనగానే గంగమ్మ ఆయన నెత్తిమీద సుతారంగా మొట్టి 'త్రినాథ్ . ఆమెను వెళ్ళనీయండి మీతో

ఏకాంతంగా గడిపి విన్నాళ యినదో కదా' అని చెవిలో గుసగుసలాడేసరికి శివుడామె చెయ్యి వదిలేసి 'జాగ్రత్తగా వెళ్ళిరా పారూ '' అనేశాడు

సరిగ్గా ఆ సమయంలోనే పాలసముద్రంలో శేషతల్పం మీదున్న విష్ణుమూర్తి కూడా తుఫానులో చిక్కుకున్న పడవలా తల్లడిల్లి పోయి లక్ష్మీదేవి వంక 'కింకర్తవ్యం' అన్నట్టు చూసాడు దానికామె వేడి ఫిల్టర్ కాఫీ ప్రేమగా అందిస్తూ 'స్వామీ పతివ్రతకు పరీక్షలు తప్పవు పరీక్ష లెక్కువయిన కొలదీ పాతివ్రత్యము పెరుగును పాతివ్రత్యము పెరిగిన కొలదీ ఆ స్త్రీల తలల వెనుక చెమ్కీతో ధగ ధగ లాడే కాంతి చక్రము గిర గిర గిరా ఆగకుండా తిరుగును సీత, అనసూయ, సావిత్రి మొదలైన పుణ్యస్త్రీల గాథలు చూడలేదా! ఈ సీతామాలక్ష్మి కారణజన్మురాలు ఆమె వల్ల పురుష ప్రపంచమునకు గొప్ప మేలు జరగబోవు చున్నది ఈ పాటికి సరస్వతి, పార్వతి పేరంటానికి బయలుదేరి వుందురు మరి వెళ్ళిరానా స్వామీ' అని రెండడుగులు ముందుకు వేసిందో లేదా విష్ణుమూర్తి కెవ్వున అరిచాడు వెనుకనుంచి ''దేవీ నా శేషతల్పం మరింత తల్లడిల్లి పోవుచున్నది ఏటో కొట్టుకు పోతున్నట్లనుభూతి కలుగు చున్నది ''

''భయపడకండి స్వామీ సీతామాలక్ష్మి భక్తి మహిమవల్ల మరిన్ని అలలు లేస్తే మీ శేషతల్పం పాల సముద్రంలోంచి ఒడ్డుకు కొట్టుకుపోతుందేగాని మరేంకాదు అపుడు అంతగా భయమనిపిస్తే ఈ పూటకి ఆ ఒడ్డుమీదే కాలక్షేపంచెయ్యండి నే వచ్చేవరకూ.



పండుగలొస్తున్నాయి ...

బ్లాక్ అండ్ వైట్ మనీ అంతా, ఇంట్లోనే వుంది జాగ్రత్తసుమా'' అనేసి చిరునవ్వు మోముతో గలగల లాడుతూ వెళ్ళిపోయింది లక్ష్మీదేవి

సరస్వతీదేవి, లక్ష్మీదేవి, పార్వతీదేవి సెంటర్లో కలుసుకుని ఒకరి పట్టుచీర లొకరు తీవ్రంగా చూసుకుని జరీ మరింత కనుపించేలా అంచులు, పైటలు సర్దుకుని ఆకాశంలో నడుస్తూ భూలోకం వైపు బయలుదేరారు

పాపం బ్రహ్మగారికి ఎనిమిది కళ్ళూ, ఎని మిది చెవులూ వుండి, వాటికి ఫుల్లాఫ్ చూపుడు మరియు వినికిడి పవర్ వుండి కూడా సీతామాలక్ష్మి విషయంలో ఏం చెయ్‌లేక పోయాడు

దానిక్కారణం

ఒన్‌మినిట్ ప్లీజ్!

''ఓకేసార్ ఓకే ఓకే ఓకే ''

దానిక్కారణం చెప్పొద్దని బ్రహ్మగారి ప్పుడే ఫోన్లో నాలుగు ముఖాలతో నాలుగు సార్లు రిక్వెస్టు చేసారు పాపం సోసారీ!

ఇలా సర్వదేవతలూ ఎక్కడి వారక్కడ హైజాక్ చేసి బంధింప బడ్డట్టు బంధించి పోగా నవమి గడచిపోయింది

విజయోభవ దిగ్విజయోభవ!

విజయదశమి ప్రవేశించింది

దసరా వేషాల్లో, బాణసంచాల్లో, కొత్త బట్టల్లో, నవ్వుల్లో, పువ్వుల్లో మునిగి పోతోంది దేశం రాత్రి పగలు తెలియకుండా ధ్యానంలో వున్న సీతామాలక్ష్మి ఇంటమాత్రం పండగ లేదు భక్తి గీతతిగీతాలు, ధ్యానమే ధ్యానం

హఠాత్తుగా సీతామాలక్ష్మి కళ్ళు తెరిచి ఎలక్ట్రానిక్ వాచీలోని డేట్ చూసి ఆ రోజే విజయదశమి అనీ, తనూ రామచంద్రుడూ ఎంతో సంబరంగా గడుపుకోవాలని, ఎన్నో పిండివంటలు చేసుకు తినాలని, కొత్తబట్టలేసుకుని షికార్లు తిరగాలనీ కలలుకన్న రోజుని గుర్తొచ్చి మళ్ళా కళ్ళనీళ్ళు పెట్టుకుంది

సాయంత్రం నాలుగయింది రికార్డ్ ఆఫ్‌చేసి, ఫ్లాగ్ తీసేసి అతిభారంగా లేచింది నీర్సంతో తూలుతూనే తలారా స్నానంచేసి పండగపూటా దేవుళ్ళని పస్తు పడుకో బెట్టడం ఎందుకని తోచిన నాలుగు పిండి వంటలు కొద్ది కొద్దిగా చేసి నైవేద్యంపెట్టి కొబ్బరికాయ కొట్టింది తనో గుక్కెడు మంచినీళ్ళు మాత్రం గొంతులో పోసుకుని మళ్ళా ధ్యానంలో కూర్చుంది

సినిమా హాళ్ళ వైపు పోటీపడి జనం పరుగులుతీసే 'గో-ధూళి' వేళ

ఇదిమీకు చాలాఉపయోగం

మీనిత్యవ్యవహారాలకు "వ్యవహారదర్శిని" అనే తెలుగుపుస్తకం చాలాఉపయోగం అందులో ఏదైనాఆస్తి కొనేటపుడు తసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనాఉత్పత్తి, వ్యాపారంచేయాలంటే, దేనికెవరివద్ద ఎలావైసెన్సుతసు కోవాలి, వివిధజాతుల వివాహ, విడాకులనిబంధనలు, స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, ఎవరితోనైనా ప్రమాదం రాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి ప్రభుత్వ ఉచితఇండ్లస్థలాలు పొందటానికి ఎవరికెలాధర ఖాస్తువ్రాసిపంపుకోవాలి, నోట్సు, దస్తావేజులు, ఒప్పందాలు, పత్రాలు పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలుఎలావ్రాయాలి వాటివివిధ నమూనాలు అనేకచట్టాలవివరాలు ఇలాంటివెన్నో మీకుఉపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి 300పేజీలపుస్తకం ధర రూ 12 పోష్టుఖర్చులదనం దేశసేవప్రచురణలు, 2 ఇందిరానగరు, వెంగలరావు నగరువద్ద, హైదరాబాదు-500890 కు ఉత్తరంవ్రాసి మీఉపయోగానికోపుస్తకం వి పి పోష్టుద్వారా పొందండి

అన్నిరకాల వాహనాలు గూళు విడిచి రోడ మీద ఆనందంగా ఎగురుతూ కలాకలా హారన్ను వేసే సాయం కాల వేళయింది

బయట ప్రపంచంతో సంబంధం లేని సీతామాలక్ష్మి దేవుడి గదిలో మాత్రం భక్తి భావం వరదనురుగులా నిండిపోయిందవటికే అగరొత్తులు రాగాలాపన చేస్తున్నట్టు పొగను రింగులు రింగులుగా వదులుతున్నాయి జిగ్ జిగ్ మంటూ వెలుగుతున్న కరెంటు ప్రమిదలో దీపం సంగీత నృత్య ఎధాన చిత్రంలో డైలాగులు లేని హీరోయిన్‌లా భరతనాట్యం చేస్తున్నట్టుంది మహిళామండలి మీటింగ్‌కి ఆహ్వానింప బడిన సినీ నటీమణుల్లా అందంగా ఆకర్షణీయంగా సువాసనలు వెదజల్లుతున్నాయి నైవేద్యం పెట్టిన పిండివంటలు ఓ పక్క పిచ్చాళ్లలా పళ్లికిలిస్తూ కూర్చున్నట్టున్నాయి కొబ్బరి చిప్పలో ప్రక్క

ఆ వుదయం నుండి 'దేవా దీన బాంధవా' అనే భక్తి గీతాన్ని పదే పదే విన్న శ్రీకృష్ణుడు ఎలకను చూసిన పిలిలా పచ్చారు చెయ్యడం మొదలు పెట్టాడు ఈ పాట ఓసారి తన చెల్లెలు దొపతి పాడింది ఏ సందర్భంలో పాడింది? రక్కున గుర్తొచ్చి మైగాడ్ అనుకొని ఇంకొక్క నిముషం కూడా జాగు చెయ్యకూడ దనుకున్నాడు

ఉన్నవాడున్నట్టే సత్యభామతోనైనా చెప్పకుండా మాయమై సీతామాలక్ష్మి గదిలో ప్రత్యక్షమయ్యాడు శబ్దబేధి అస్తంలా

నిండుగా లేతనీలం పట్టుచీర, నల్లటి పాలియస్టర్ జాకెట్ వేసుకుని కుదురుగా కూర్చుని ధ్యానంలో మునిగివున్న ఆమెను చూసి నిట్టూర్చేడు, అక్కడ తన అవసరమేమిటో అర్థంకాక

వచ్చిన వాడిని ఎలాగా వచ్చాను గదాని చుట్టూచూసి చిరునవ్వుతోవున్న ఆవుని బలంగా ఆనుకుని మురళి వాయిస్తున్న కృష్ణుడి కేలండర్ లోని క్రిష్ణుడిలోకి ప్రవేశించాడు కేలండర్‌లోని బొమ్మ కృష్ణుడికి ప్రాణం రాగానే ఆ బరువుకి నడుం వంగిపోయిన ఆవు 'అంబా' అనే అరుపు గొంతులో వుండగానే గుడ్లుతేలేసింది కేలేండరు గడియారం పెండ్యులంలా అటూ ఇటూ ఆగకుండా గోడమీద వూగేస్తోంది కరెంట్ ప్రమిదలో దీపం గజ్ గజ్‌గజా వణకేస్తోంది కిటికీలకీ గుమ్మాలకీ వున్న సిల్కు తెరలు పారిపోయే ప్రయత్నంలో ఎగిరెగిరి పడుతున్నాయి కొబ్బరి చిప్పలు రెండూ భయంతో ఒకటిగా అతుక్కు పోయాయి

కళ్లు మూసుకున్న సీతామాలక్ష్మి ఇవేమీ గమనించే స్థితితో లేదు

అప్పుడు శ్రీక్రిష్ణుడు సీతామాలక్ష్మి వంక అదోలా చూస్తూ 'బాలామణి బాలామణీ .' అని ఓ కేకెట్టాడు

ఆమె వులిక్కిపడి కనెక్షన్ తీసేసిన రికార్డరు వంక అయోమయంగా చూసింది

"ఇటు ఇటు నేనువేను " పదహారేళ్ల మ్మాయి వుత్సాహంగా వూపుతున్న అట్లతద్ది వుయ్యాల్లా కృష్ణుడి కేలండరు మరింత జోరుగా వూగింది

అసలే పెద్దవైన సీతామాలక్ష్మి కళ్లు భయంతో ఆశ్చర్యంతో ఆకర్ణాంత నేత్రాలే అయ్యాయి

"భయపడకు బాలామణీ! నేను శ్రీకృష్ణ పరమాత్ముండను వంటరిగా ఏల విలపించుచుంటివి? నీ కొచ్చిన కష్టమేమిటి?" అన్నాడు

ధైర్యంతెచ్చుకున్న సీతామాలక్ష్మి సంతోషపడి 'స్వామి నాభర్త' అంటూ అతను వెళ్లిపోయిన సంగతి చెప్పి, అతనెక్కడున్నాడో దివ్యదృష్టితో చూసి చెప్పమంది

ఆ మధ్య ఎందుకో కోపమొచ్చిన సత్యభామ తనకి దివ్యదృష్టి లేకుండా ఆపరేషన్ చేయించేసిందని, ఆమె ఏంచేసినా ఇలాంటి వితండ పనులే చేస్తుందనోమారు విసుక్కున్నాడు శ్రీ కిష్ణుడు

సీతామాలక్ష్మి వింతో నిరాశ పడిపోయి, తరువాత "పోనీ ఆయన ఇల్లు వదిలి వెళ్లిన కారణమైనా చెప్పండి స్వామి " అది దీనంగా. బుర్ర బరబరా గోక్కున్నా అతనికి కారణం తెలియలేదు

"రామచంద్రుడికి నువ్వంటే ఇష్టమేనా?"

"చాలా ఇష్టం స్వామి! మా ఇద్దరిదీ ఒకటే ప్రాణం "

"నీ అభిమాన రచయిత ?"

"పలానా మా ఆయన కూడా పలాన రచనలే ఎక్కువ చదువుతారు "

"నువ్వు నవలలుగాని కథలుగానిరాస్తావా? పోనీ మీ ఆయన ?"

"రాయంగాని చదువు తామండీ సీరియల్స్, మంచి వ్యాసాలు, వంటలు పిండివంటలు, కుట్లు అల్లికలు లాంటి కటింగ్స్ దాచుకుంటాను "

"మీ అభిమాన నటీనటులు ?"

"మా ఇద్దరికి ఒకళ్లే "

"ఎప్పుడెళ్లి పోయాడు ?"

"రేపు పండగనగా "

"అంతకు ముందు రాత్రే మయినా పోటాడు కున్నారా ?"

"లేదు చాలా సరదాగా గడిపాం "

"పట్టుచీరలుగానీ, ప్యూర్‌శిల్క్ శారీస్ గాని కొనమని పేచీ పెట్టావా ?"

"లేదుస్వామీ పండగ వారం రోజుందనగా మూడు పండగలకీ మూడు మంచి చీరలు ముందుగా ఆయనే కొనిచ్చేశారు "



"అ త మ బ ట్టలు కుట్టించుకోలేదా అయితే ?"

"ఆ య న కి చెప్పకుండా మూడుజతల బట్టలు కుట్టించి నాకు చీరలిచ్చిన రోజున నేను కూడా ఆ బట్టలాయనకిచ్చి సర్‌ప్రైజ్ చేసి ఎంతో సంతోషించి ఫైన్ సెలెక్షన్ అని మరెంతో మెచ్చుకున్నారు కూడా !"

క్రిష్ణుడు కణతలు రుద్దుకున్నాడు

"ఈ ప్రక్క వాటాలో ఎవరైనా టీనేజ్ గాల్స్ వున్నారా ?" అన్నాడు

"లేరుస్వామీ ఒక తాతగారు, ఇద్దరు బామ్మగార్లున్నారంట."

"ఎదురింట్లో"

"ఈ విధంతా వలభైకి పైబడ్డవాళ్లే"

క్రిష్ణుడు విసుగ్గా చూసాడు ఈ దిక్కుమాలిన వీధిలో ఆ రామచంద్రంగాడెలా కాపురం చేస్తున్నాడని చీదరించుకొన్నాడో సారి అయితే ఎవరూ వల్లో వేసుకుపోలేదన్న మాట. అటుమండి కూడా వరుక్కొద్దామని "ఈ పక్కవాటాలో ఎవరైనా అందమయిన అబ్బాయి అంటే .. నాలా వున్నాడా ?" అన్నాడు గిరజాలోమారు సవరించుకొని చిలిపిచూపు చూస్తూ.

"తెలీదు స్వామీ"

"ఎదురింట్లో ?"

"తెలీదు స్వామీ"

"ఈ వీధి మొత్తంలో ?"

"తెలీదు స్వామీ."

పండుగలొస్తున్నాయి ...

"అన్నిటికి తెలీదు తెలీదంటే ఎలా? "

"అవును స్వామీ నా భర్త శ్రీ సాయి శ్రీ రామచంద్రమూర్తిగార్ని తప్ప పర పురుషుని వంక కన్నెత్తి చూడలేదు స్వామీ ఇంతవరకూ ముందు పాదాల వంక చూసి ఆ పాదాలపై చీర వుంటేనే నేను కళ్లెత్తేది, లేకుంటే లేదు" అంది వినయంగా

"ఆహా, ఈమె సామాన్య స్త్రీ కానోపదు సుమా, అనుకుని చిలిపిచూపులు చూడడం మానేసాడు అన్నయ్య అక్కినేనినాగేశ్వ రావులా. పవిత్రంగా ఆమెవంక చూస్తూ "చూడమ్మా సీతామాలక్ష్మి నీ భర్త ఎక్కడున్నా కాళ్లూ చేతులూ విరచికట్టి తెచ్చి నీ కాళ్లముందు పడేసే పూచీ నాది తల్లీ ఈ పూటయినా కాస్త ఎంగిలిపడు తల్లీ" అని తండ్రి కేరెక్టర్ గుమ్మడిలాఓదార్చేడు

"ఏమి తినడం స్వామి ఆయన తిన కుండా ఒక్కనాడయినా ముందు తిన్నానా ? ఎక్కడున్నారో ఏం తింటున్నారో . అసలు తింటున్నారో లేక పంపునీళ్లతో పొట్ట నింపు కుంటున్నారో . ఆ పంపులయినా వస్తున్నాయో లేదో" అని అన్నీ సందేహాలే వచ్చి కళ్ల నీళ్లెట్టుకుంది సీతామాలక్ష్మి

"బాధ పడకు తల్లీ రెండు మూడు రోజుల్లో నీ భర్తను నీ దగ్గరకు రప్పించే పూచీ నాది" అని మరో మారు హామీఇచ్చి వెళ్లిపోతుండగా 'స్వామీ నీవేదిక్కు' అని భక్తితో అతని పాదాలు కళ్లకద్దుకుని ఏదో గుర్తొచ్చిన దానిలా "ఈ నైవేద్యం స్వీకరించి నన్నానందింప జేయండి" అని ప్రాధేయ పడింది సీతామాలక్ష్మి

పొరిగింటి పుల్లకూరలు తినడానికి ఆమె తోత్సాహం చూపించే క్రిష్ణుడు తక్కున ఆగి పోయాడు మరేం అభ్యంతరం చెప్పకుండా కొబ్బరి చెక్కోటి కొరికి, అరటి పండునోటాన్ని గుటకాయ స్వాహా చేసి, కాస్త పానకం తాగేడు

పిండివంటలు పళ్లేలు ముందుకు లాక్కున్నాడు

ఓ పళ్లెంలోంచి గుప్పెడు పదార్థాన్ని తీసుకుని అవురావురని నోట్లో వేసుకుని గుటుక్కున మింగేసి రెండో పళ్లెంలోని ఘన ద్రవ మిశ్రమాన్నో చెంచాడు నోట్లో వేసుకుని ఆగాడు

'ఆహా! ఇవి శ్రీమతి ఆండాళ్లుశ్రీ విరచితమా లేక శ్రీ అప్పన్న శాస్త్రి గారి విరచితమా తల్లీ ?' అని సందేహాన్ని ఎక్స్‌ప్రెస్ చేశాడు.

'వాళ్లెవరినీ కాదు స్వామీ ఈ కొత్త వంటలు నేనే కనిపెట్టాను ప్రతి పండుగకి ఏదో ఒక కొత్త డిష్ డిస్కవర్ చేసి పత్రికలకి పంపిస్తూ వుంటా ఈ పళ్లెంలోని 'హాం పట్' కూడా కాస్త రుచి చూడండి, "ఆమె మాట పూర్తి కాకుండానే

క్రొత్త రికార్డు !

పశ్చిమ జర్మనీకి చెందిన మార్గరెట్ ఓర్లోస్కి ఆగకుండా పన్నెండు గంటల యాభై ఒక్క నిమిషాల సేపు విమానాన్ని నడిపి క్రొత్త రికార్డును స్థాపించింది ఈ కాలంలో ఆమె 4294 53కి మీ దూరాన్ని ప్రయాణించింది విమాన యానంలో క్రొత్త రికార్డు నుస్థాపించడం కోసం ఆమె చాలా కాలంగా ప్రయత్నిస్తున్నది ఒక చిన్న స్పోర్ట్స్ విమానంలో అటా ంటిక్, పసిఫిక్ సముద్రాలమధ్య చాలాసార్లు ప్రయాణం చేసింది చివరకు 50వ ప్రయత్నంలో ఈ విజయాన్ని సాధించింది ఆ మరుసటి రోజే ఆమె 25వ పుట్టినరోజు కావడం మరో విశేషం



ప్రశ్నావళి

కె రామలక్ష్మి

వీస్ ఆర్ – హైద్రాబాదు

నా పేరు రాజు నేను మా ఎదురుగా వున్న అమ్మాయిని ప్రేమించాను ఏడాదిగా మా ప్రేమ సాగతోంది మా పెద్దలు మా పెళ్లికి ఒప్పుకోలేదు

ఎభం వాళ్లయినా బాధ్యతగా ప్రవర్తించారవలసిన ఎచ్చాక, జీవితంలో స్థిరపడ్డాక జీవిత భాగస్వామికోసం అన్వేషణ ప్రారంభించు తమ్ముడూ హైస్కూల్లో కూర్చునికాదు లలాంటి ప్రేమ కదలు సినిమాలుగా బాగుంటాయిగాని జీవితంలో కాదు

ఎస్ – దొహఖతార్ (గల్ఫ్)

ఆడవాళ్లలో మొండితనం ఎక్కువగా ఉంటుంది ఎందుకండి ?

లేకపోతే బ్రతకలేరు

వి ఎస్ – అంకంపాలెం

అక్కయ్యా! నేను అందవికారంగా వుంటానని మా యింట్లోవాళ్లు, స్నేహితులూ అంటూంటారు నాకు బాధగా వుంటుంది

అలా అనేవాళ్లు ఎంత అందవిహీనంగా కన్పిస్తారో వాళ్లకే తెలియదు సోదరీ! శరీరంకంటే మనసు అందవికారం అయితేనే బాధపడాలి

బి ఎస్ ఆర్ – కళ్యాణసింగు పురం

మానవుడు ఎల్లప్పుడు నవ్వుతూ సంతోషంగా జీవించాలంటే ?

చచ్చేదా వుండాలి ! పుట్టకుండానైనా వుండి వుండాలి !

డి జి ఆర్ – కోయిల కుంట్ల

ఈ దేశంలో స్త్రీలు భర్తలుండే వ్యభిచరిస్తారెందుకు ?

భార్యలు లేకనా పురుషులు వ్యభిచరించడం !?

ఎస్ ఎమ్ ఆర్ – వెంకటగిరి

ప్రేమ అనేది ఎలా ఎక్కడ ఎప్పుడు పుడుతుందో తెలియదంటారు నిజమేనా?

కావచ్చును తాత్కాలికమైన యీ పిచ్చి సాధారణంగా పెళ్లితో సర్దుకుంటుందంటారు !

ఎన్ కి టి – శ్రీకాకుళం

స్వీటుగా హాట్‌గా వుండే ప్రశ్నావళి శీర్షిక నాకు చాలా యిష్టం మీ జవాబులు పెడసరంగా వున్నాయంటారు కాని అడిగే ప్రశ్నలుబట్టికదా మీ జవాబులు ఇన్నాళ్లు మీరు నాస్తికులనుకున్నాను

రామ! రామ! నీకు దైవభక్తి సాపభీతీ కూడా ఎక్కువే చాదస్తంలేని శుభ్రత వుంది మా తాతలు దేవాలయంకట్టించారు (నాన్న కొంపకూడా కట్టించలేదు అది వేరేసంగతనుకోండి !) ఇతరులని ఇబ్బందిపెట్టని నమ్మకాలు, వివేకాన్ని చంపని భక్తిభావంలో దోషంలేదని నమ్ముతాను నేను అసలుయీఆస్తికత్వం—ఒకడిసిప్లెన్‌గాభావిసా ను

సుజాత, కుప్పం

కులాంతర వివాహం చేసుకోవాలంటే పెద్దలు ఒప్పుకోలేరు

పెద్దలు మీ కంటే కాస్త ముక్కు చాటి చూస్తారు వధూవరులు ఆర్జన పరుర్లై తమ జీవితాలు తాము సాగించగలమన్న ధైర్యం కల వారై వయోజనులై వుంటే—వారు ప్రేమించుకున్నా వారి కులాలు వేరైనా వారు నిలబడకలరు కాని ఏదీ లేనివాళ్లు 'ప్రేమించుకున్నాం' అని గంతు లేస్తే—పెద్దలు ఎందుకు బాధ్యత వహించాలి?!

జి వి కె ఆర్ హైదరాబాదు

మీరు అదృష్ట దేవతని నమ్ముతారా?

నమ్ముతా గాని భయపడను ఎందుకో తెలుసా? ఇచ్చిన దానికంటేఎక్కువేం తీసుకుపోలేదు అని

పి హెచ్ ఆర్ మారేడిపల్లి

మగాళ్లలో 95% చంచల మనస్కులు చెడ్డవాళ్లు వుంటారని నా అభిప్రాయం మీరేమంటారు?

వాళ్లూ అలాగే ఆడవారిలో 99శాతం చెడ్డవాళ్లూ, చంచల మనస్కులు అనుకుంటారు ఎదుటివారిని గురించి ఎవరికి వారు అలా అనుకోవడం సహజం!

ఎమ్ ఎన్ ఆర్ బైపలి

ప్రశ్నలు జవాబులు నిర్వహించడానికి అర్హత లేమిట?

నన్ను పట్టి చూస్తే—ఏమీ అక్కర లేదు!

నీళ్లలో పుట్టిన ప్రతి నీటి బుడగా కలకాలం బ్రతకాలనుకుంటుంది—కాని

పొరపాటు నీటి బుడగ—క్షణికమే కాని క్షణంలో కోటి రంగులు వెదజల్లి సంతృప్తిగా బ్రతికేస్తుంది

పి బిహెచ్ నెలూరు

నాకు తెలియక అడుగుతాను సినిమాబాగుంటే హిరోని మెచ్చుకుంటారు బాగు లేకపోతే దర్శకుని తిట్టుకుంటారు ఎందుకని?

అది అంతే ప్రేక్షకులు ఎవర్ని ఎందుకు ఆకాశానికి ఎత్తుతారో, ఎవర్ని ఎందుకు అధఃపాతాళానికి తోస్తారో అర్థం కాదు

బి ఎస్ విజయనగరం

వో పద్దెనిమిదేళ్ల అమ్మాయికి తల్లి తండ్రులు స్వేచ్ఛాస్వతంత్రాలను అరికట్టి ఇంట్లో బందీ చేస్తే ఏం చేస్తుంది?

తిరగబడుతుంది అయి నా తమ పెంపకంమీద నమ్మకంలేని పెద్దలే—పిల్లలని కట్టడి చేయాలని చూస్తారు

ఎం పి వనస్థలిపురి

మీ పుట్టిన రోజు ఎప్పుడో తెలియ చేస్తారా?

దానికేం భాగ్యం—(ఏ సంవత్సరమో అడగనంతవరకూ !) డిసెంబర 31

పండుగలొస్తున్నాయి ...

కరెంటు ప్రమిదలో దీపం గప్పున ఆరిపోయింది కేలండర్ టప్పున చిరిగిపోయింది పిండి వంటల పళ్లెరాలు ఫ్లయింగ్ సాసర్స్‌లా గాల్లో కెగిరిపోయాయి

ఆ గదంతా హరాత్తుగా వ్యాపించిన చీకట్లోకి ఆశ్చర్యంగా చూస్తూ నిలబడిపోయింది సీతామాలక్ష్మి అప్పుడు శ్రీకృష్ణుడు గాల్లో ఎగురుతున్న (కరెంటుది కాదు) కర్పూర దీపంలా మారిపోయి ఇంటికప్పుదాకా ఎగిరి అక్కడాగి "ఇప్పుడయినా నీతప్పు నీ కర్థమయిందా తల్లీ ? 'కొత్తపిండి వంట లింక చెయ్యను, కనిపెట్టను మీ మీదొట్టు' అనే హెడ్‌లైన్‌ని అండర్‌లైన్ చేయించి బాక్స్ కట్టించి పేపర్లో ప్రకటించు నీ భర్త నీకు దక్కుతాడు అంతేగాకుండా ప్రాయశ్చిత్తంగా మరో పదిమంది నూతన వధువుల చేత నీ కాగితాల వంటలను మాన్పించు ఆ పదిమందీ మరో వందమందిచేతా చైన్‌స్కీమ్ ఉద్యమాన్ని వెంటనే ఆరంభించి నూతన వరుల జిహ్వాచచ్చి జీవశ్చవాల్లా మారక ముందే వారిని కాపాడు తల్లీ నువ్వు కారణ జన్మురాలివి ఈ ఉద్యమానికి నాయికురాలివి తొల్లి నా అష్టభార్యలూ నన్నీవిధంగానే చిత్రహింసలకు గురిచేయగా పోయి చీమలుదూరని చిట్టడవిలో దాక్కుని ఆకు అలమూ తిని బ్రతికానేగాని ఇంటి మాటెత లేదు కొన్నేళ్ల వరకూ ఇంతిదిగా నీకెందుకు చెపుతున్నానంటే పేపరు దూరని పెద్ద పెద్ద అడవుల్లోకి నీ భర్తెళ్లి పాక ముందే ప్రకటన ఇచ్చిరా తల్లీ నీకు శుభమగు గాక!" అని కర్పూరం అయిపోయిన జ్యోతిలా అంతర్ధానమై పోయాడు శ్రీకృష్ణుడు ★